# పడగనీడ!

## వక్కమన్నాటి కుటుంబరావు



మా ఎదురుగా ఇంట్లో ఉన్న భుజంగం అంటే అందరికీ హడల్! నల్లగా... లావుగా... చింతనిప్పుల లాంటి కళ్ళతో వికృతంగా ఉంటాడతను. అతను చూస్తుంటే నిలువునా కాలుస్తున్నట్టు.... మాట్లాడుతుంటే, ఆబోతు రంకేస్తున్నట్టూ.... ఉంటుంది. అతనేం చేస్తుంటాడో కుటుంబాన్ని ఎలా పోషిస్తుంటాడో ఎవరికీ తెలియదు. కానీ... అతని సంసారం సజావుగానే సాగిపోతూ ఉంది. పి.ఎ గారితో మంచిగా ఉంటే ఆఫీసరుగారి మంచితనాన్ని చూరగొన్నట్టే అన్నట్టుగా..... మా బజారులోని ఆడవాళ్ళంతా, శ్రీమతి భుజంగానికి నమస్కారాలు పెడుతూ.... కాకా పడుతుంటారు! దానికి మినహాయింపల్లా మా శ్రీమతి ఒక్కటే! "నువ్వు కూడా ఆమెతో కాస్త మంచిగా ఉంటే ఏం పోయింది? ఎదురూ బొదురూ ఇళ్ళు కదా? అన్నాను ఒకసారి. దాంతో– పరిపూర్ణ వ్యక్తిత్వం కల నా అర్ధాంగి తారాజువ్వలా లేచింది నా మీదకు. "అలా అని బెదురు పెడుతున్నారా? దానికి... ఆఫ్ట్రాల్ ఓ గూండాగాడి పెళ్ళానికి.... చెంచాగిరీ చెయ్యవలసిన అవసరం నాకు లేదండి" 'పోనీలే!' అని ఊరుకున్నాను.

ఆ రాత్రి మా బజారులోకి దొంగొకడొచ్చాడు. మా పక్కింట్లో దూరి సామానులు సవరిస్తుండగా వాళ్ళకి మెలకువ వచ్చి కేక లేశారు. ఇక చూడండి! భుజంగం– తన యింట్లోంచి ఆ యింట్లోకి పరుగెత్తి దొంగని దొరక పుచ్చుకుని చెప్పుతీసి చొంగ కారేలా కొట్టాడు! దొంగ గిలగిలలాడి పోయి భుజంగం కాళ్ళు పట్టేశాడు రక్షించమంటూ "నాయాల! మళ్ళీ ఎప్పుడన్నా ఈ బజారుకొచ్చావో? ఎముకల్లో సున్నం లేకుండా విరగ్గొడతాను!" అన్నాడు గర్జిస్తూ.

మీరుండగా ఈ చాయలకే రానంటూ పలాయన మంత్రం చిత్తగించాడు దొంగ!

అందరూ భుజంగాన్ని మెచ్చుకున్నారు. నేను కూడా! "చాలా మంచి పని చేశాడు కదూ!" అన్నా నేను లోపలికొచ్చిన తరువాత మా ఆవిడతో.

"ఆఁ! పోదురూ! పడగనీడ! ఏ క్షణం,

ఎటుపడుతుందో ... ఏమవుతుందో తెలియదు ఏదన్నా తగాదా వస్తే. .. ఆ దొంగాణ్ణి చితక బాధినట్టు మనల్ని కూడా చితక బాదుతాడు' అందుకని మనం వాడికి అంటీ ముట్టనట్టుగా దూరంగా ఉండాలి" అంది

నేనేమీ జవాబు చెప్పకుండా ఊరుకున్నాను

ఓ వారం రోజుల వరకూ ప్రశాంతంగానే ఉంది మా బజారు

తరవాత ఒక బాధాకరమైన సంగతి జరిగింది అది నా మనసు కలిచివేసింది.

మా అబ్బాయి. . భుజంగం కొడుకు ఇద్దరూ ఒకే స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్నారు .

ఆటల్లో ఏదో పేచీ వచ్చి- మా అబ్బాయిని ముక్కుమీద కొట్టాడు భుజంగం కొడుకు అసలే పీలగా ఉంటాడేమో- మా వాడు. ఆ దెబ్బకి గింగిరాలు తిరిగిపోయాడు. ముక్కునించి రక్తం కారుతుండగా పరుగెత్తుకుంటూ వచ్చి మా ఆవిడతో చెప్పాడు జరిగిన సంగతి. "మా నాన్న పెద్ద రౌడీ తెలుసా! నాతో పెట్టుకుంటే నీ పని ఖాళీ! అన్నాడు మమ్మీ' అని కూడా చెప్పాడు 'పోనీలే పోనీ! వాళ్ళతో మన కెందుకు గొడవ'" అని సర్దెయ్య బోయాను నేను

కానీ మా ఆవిడ ఊరుకోలేదు వీరనారిలా లేచి ఉద్రేకంతో ఊగిపోయి చకచకా మా వాడ్ని తీసుకెళ్ళి భుజంగం భార్యకి చూపించి..' ఎంత రౌడీగాడి కొడుకయితే మాత్రం! ఇంత అన్యాయంగా రక్తం కారేలా కొడతాడా?' అంది ఆవేశంగా


అదుగో! ఆ మాటతో నిప్పురాజుకుంది అసలే భుజంగం భార్యకి లోలోపల నా భార్యమీద కసిగా ఉందేమో ఒక్క పెట్టున విరుచుకు పడిందామె

"ఏమిటే? మా ఆయన్ని రౌడీ అంటావా! రానీ! ఆయనతో చెప్పి. నీ పని పట్టిస్తాను!" అంటూ హుంకరించింది

ఇదేమిట్రా బాబూ! కథ ఇలా అడ్డం తిరిగింది అనుకుంటూ కంగారు పడిపోయిన నేను చటుక్కున వెళ్ళి మా ఆవిణ్ణి రెక్కపుచ్చుకు లాక్కొచ్చాను

ఆవేశంలో అన్నదేగానీ . లోపలికి రాగానే మా

(21 చుక్కలు ప్రక్క చుక్కలు ఒకటివరకు)



గులాబీల ముగ్గు
సి.హెచ్. రంగవల్లి , మండపేట

## పడగ నీడ!

ఆవిడ కూడా కంగుతినేసింది "తొందరలో నోరు జారానండీ! ఆ గూండా ముండావాడు రాగానే ఏ అపద రానున్నదో ఏమిటో ." అంటూ హడావిడిగా మా వాడికి గృహ వైద్యం చేసి ఇద్దరం బిక్క బిక్కుమంటూ కూర్చున్నాం హాల్లో

నా గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నయ్ భుజంగం రాగానే ఏం చెప్పాలో... ఏం చెయ్యాలో అర్థం కావటంలేదు

అప్పుడే ఒకరిద్దరు అమ్మలక్కలు మా ఆవిడ దగ్గరకొచ్చి ఓదారుస్తూ అన్నారు "ఇంకా నువ్విక్కడే ఉన్నావా తల్లీ! వెంటనే బస్సెక్కి మీ ఊరెళ్ళిపో! వాడు రాగానే. . బార్య నోటి వెంట జరిగిన సంగతి వినగానే ఇంకేమన్నా ఉందా? ప్రతిఘటన సినిమాలో ఆ రౌడీగాడు విజయశాంతిని చేసినట్టు చేస్తాడు ఊ వెంటనే బయలుదేరు! అన్నయ్య గారూ మీరన్నా చెప్పండి త్వరగా'

ఆ మాటలకి మా ఆవిడ ఏడుపు లంకించుకుంది నాకూ లోలోపల గుండె పీచుమంటోంది "దాన్నేం చేస్తాడో నన్నేం చేస్తాడో?" ఊహించుకుంటున్న కొద్దీ గుండెలు తల్లడిల్లిపోతున్నయ్!

మా ఆవిడ్ని పుట్టింటికి పంపటమే మంచిదని నిశ్చయించుకుని త్వరగా రడీ అవ్వమన్నాను ఆమె ఆ సన్నాహంలో ఉంది

కొన్ని క్షణాలు గడిచినాయేమో! ఈలోపుగా భుజంగం రిక్షాలో తన యింటి ముందు దిగటం... సర్రున లోపలికెళ్ళటం జరిగిపోయింది అది చూసి గుండెలదిరి పోయిన నేను ఇప్పుడు మా ఆవిణ్ణి బయటకు తీసుకెళ్ళటం క్షేమం కాదనుకుని... పంటింట్లో దాక్కుని తలుపులు వేసుకోమన్నాను మా అబ్బాయిని తీసుకుని అలాగే చేసిందామె నేను మనసులో సమస్త దేవుళ్ళకి పేరు పేరునా మొక్కుకున్నాను ఎలాగైనా ఈ గండం నుంచి కాపాడి గట్టెక్కించమని ఇరుగు పొరుగువారు కొంతమంది బాధగా మరి కొంతమంది ఆసక్తిగా కిటికీల దగ్గర చేరారు ఏం జరగబోతోందో చూద్దామని

ఏయ్ పంతులూ! బయటికిరా! అని భుజంగం సింహ గర్జన

నవనాడులూ కుంగిపోగా ఎలాగో గుండెలు బిక్క బట్టుకుని . బితుకు బితుకుమంటూ బయటికొచ్చాను వేసుకున్న బనీను సగభాగం చెమటతో తడిసి పోయింది


'అదికాదు భుజంగంగారూ! అసలేం జరిగిందంటే " అతన్ని శాంతింప జేయటానికి ప్రయత్నించాను


నా కంతా తెలిసింది

నీ పెళ్ళాన్ని ముందు బయటికి రమ్మనమను' హుంక హుంకరించాడు

హత విధీ! అయిపోతోంది నా పరువు నడి బజార్లో కలిసి పోబోతోంది కొన్ని క్షణాల్లో ఏం చేయలేని అశక్తుణ్ణి నేను

'పిలు' తొరగా గట్టిగా అరిచాడు లోపలికెళ్ళి తలుపుతట్టి మా ఆవిణ్ణి పిలిచాను వణికి పోతూ రానంది 'రానంటే వాడు ఇంట్లోకి జొరబడి తలుపులు పగలగొట్టి నానా గందరగోళం చేస్తాడు ఎలాగోలా ధైర్యం చేసుకుని దేవుడిమీద భారం ఉంచి బయటికిరా! ఇంతమంది జనం ఉన్నారుగదా ఊరుకుంటారా!"అన్నాను నేను సగం



## దీపావళి కథలపై వ్యాసరచన పోటీలో రెండవ బహుమతి రు. 150/-పొందిన వ్యాసం

# మంచులాంటి మంచి మనసుకి ప్రతిబింబం

ఈ సంవత్సరం దీపావళి కథల పోటీలో ఎన్నికైన ఆరు కథలలోనూ అక్షరక్రమంలో ఆరవదైనా నాకు నచ్చిన క్రమంలో, నేను మెచ్చిన క్రమంలో మొదటి కథ "శిఖరం మీద'

'శిఖరం మీద' నిజానికి చెప్పాలంటే ఒక కథ కాదు ఇది ఒక సగటు తండ్రి మంచులాంటి. మంచి మనసుకు ప్రతిబింబం పట్టాభి రెండవ కొడుకు రామ్మూర్తికి తండ్రంటే ప్రేమ వుంది తండ్రిని సుఖ పెట్టాలనే తపన వుంది మామగారి మనస్సు నొప్పించకుండా ఆయన వృద్ధాప్యంలో అన్నీ అమర్చి పెట్టాలనే అభిమానం వున్న మనిషి చిన్న కోడలు శారద 'నువ్వెక్కడే ఇంచక్కా మా దగ్గరే వుండిపో తాతయ్యా' అని ఆప్యాయంగా అభ్యర్థించే మనుమలు అన్నీ అమర్చిన వడ్డించిన విస్తరిలాంటి సంసారం చిన్న కొడుకుది అయినా పట్టాభి ఆ పాలరాతి బాత్ రూముని, ఇంద్ర భవనం లాంటి ఇంటిని, వెన్న చిలికిన మజ్జిగను, గడ్డ పెరుగును అన్నిటినీ కాదని, సమస్యల బుట్ట నెత్తికెత్తుకొని సహనం చెప్పుల జతలో బతుకీడుస్తున్న తన పెద్ద కొడుకు 'చలపతి' ఇంటికే చేరిపోయాడు చివరికి ట్యూషన్లు చెప్పి నాలుగు రాళ్ళు సంపాదించి, పెద్ద కొడుకు సంసారానికి తోడు కావటంలో వున్న ఆనందం మరెందులోనూ లేదనిపించింది ఆ మహా మనిషికి నిజంగా పట్టాభిగారు 'శిఖరం మీద' చిరంజీవే! ఈ కథలో ఏముంది అని అడిగితే ఏం చెప్పాలి? జీవితం వుంది అందుకే ఈ కథ నిజంగా సాహిత్య శిఖరం మీద నిలిచేదిగా వుంది

ఆరు కథల్లోనూ రెండవస్థానం 'ఆ తృప్తి చాలు సామీ!' కథది అమ్మా ఆకలవుతోంది ఓ ముద్ద పెట్టరూ అంటూ తనను దీనంగా అర్థించిన 'ఓబులు'కు ముద్దతో పాటు, ముద్దూ మురిపెం కూడా పెట్టి కన్న తల్లిని మరిపించింది పిల్లా పాపా లేని సరస్వతి తండ్రి కాకపోయినా తండ్రిలాగే 'ఓబులేసు'ను తన ఒడిలోకి తీసుకున్నాడు ఎర్రమనాయుడు అయినా అతడిలో ఏమూలో దాగివున్న స్వార్థం ఓబుళేసు కడసారిగా కన్న తల్లిని చూసుకునే భాగ్యాన్ని కాలరాచింది అయినా తల్లి కాని తల్లి 'సరస్వతి'కి తాను దాచిన డబ్బుతో ఆపరేషన్ చేయించి ఆమెలోనే తన తల్లిని చూసుకున్నాడు ఓబుళేసు. ఓబుళేసు వ్యక్తిత్వం ముందు ఎర్రమనాయుడు చలి చీమ కంటే చిన్నవాడనిపించాడు మహోన్నతమైన మానవత్వం ముందు ఎంతటివారైనా చివరకు తలవంచాల్సిందే అని చెబుతుంది ఈ కథ ఈ కథా రచయిత్ర(త్రి) ఎక్కడైనా ఎదురైతే "మీ కథ చదివాను ఎంతో బాగుంది పాఠకునిగా నాకీ తృప్తి చాలు సామీ!"- అని భక్తితో నమస్కరించాలనిపించేటంత ఉన్నతంగా వుంది ఈ కథ

నాకు నచ్చిన మూడవ కథ నామకరణం" నేటి కాలంలో అనసూయ బ్రోతల్‌హౌస్ నిర్వహిస్తోంది 'భీముడు' పేరు గల మనిషి గాలికి ఎగిరిపోయేంత బలహీనంగా వుంటున్నాడు 'సుందరి' అంద విహీనంగా వుంటూంది. అయితే ఈ కథలో శివ కామేశ్వరమ్మగారు నామకరణం చేసిన సీతాలు. బాల గోపాలం ఆ పేరుకు తగ్గ సార్థకతను సాధించారు చివరకు ఆమె తన ముని మనుమరాలికి 'కరుణ' అని పేరు పెట్టడంతో కమ్మగా ముగుస్తుంది కథ పేరులో ఏముంది అని తేలిగ్గా ఆలోచించకపోతే ఆ పేరు వెనుక ఆ పేరు పెట్టినవారి పెద్ద మనసు కనిపిస్తుంది ఈ కథలో చివరకు శివ కామేశ్వరమ్మగారి పేరు వెండితెరమీద కూడా కనిపించబోతూందని చెప్పటం కొండంత సంతృప్తిని కలిగిస్తుంది

ఇక నాకు నచ్చిన నాల్గవ కథ 'మాయ' 'సుమ తనకు కావాలనీ, ఆమెను తన దానిగా చేసుకోవాలని ఆశించాడు 'వంశీ' కాని 'సుమ' అకాల మరణం అతనిలోని కోరికను చంపి విరక్తిని కలిగిస్తుంది కాని కోయ యువతి తన దాహం తీర్చగానే, ఆమెలోని అందాలు చూసి అతనిలో మళ్ళా కోరిక తలెత్తుతుంది నిజమే ఇదంతా ఒక మాయ ఈ కథలో వేపకాయంత వేదాంతం వుంది ఆ వేదాంతం వెనకాల మానవ బలహీనత, పురుష ప్రవృత్తి లీలగా దర్శన మిస్తాయి బస్సు ఏక్సిడెంట్‌ను పాఠకులు ముందే ఊహిస్తారు తన రచనా విధానంలో ఒక 'మాయ'ను చొప్పించి దీనిని మంచి కథను చేశారు రచయిత(త్రి)

ఇక అయిదవ కథ 'బుద్ధుడు పుట్టిన భూమిలో' నేడు మనిషి మరో మనిషిని నడి రోడ్డుమీద పట్ట పగలు చంపుతున్నాడు ఇట్లాంటి సమాజంలో భూత దయకు రవ్వంత చోటు లేదు అయినా రాఘవుడు ఓ మూగ జీవాన్ని బలి నుంచి రక్షించబోయి రెడ్డిగారి మునికోల దెబ్బలకు గురయ్యాడు. ఈ కథలో రాఘవుడు పట్ల మూగజీవిపట్ల కలగవలసిన సానుభూతి ముత్యాలమ్మ తిరుణాల హోరులో కలిసి పోయింది.

ఇక చివరి కథ బరువు - బాధ్యత చెల్లెలి సంసారాన్ని సరిదిద్దటం అన్నకు బరువు. కూతురు సంసారాన్ని సరిచేయటం తండ్రికి బాధ్యత ఈ విషయాన్ని చెప్పబోయి, మరేదో చెప్పి తాను కన్‌ఫ్యూజ్ అయి, పాఠకులను కన్‌ఫ్యూజ్ చేశారు రచయిత(త్రి) ఈ కథలో ఊహ మంచిదే! అయితే దానికి ఊపిరి పోయలేకపోవటం ఈ కథలోని లోపం. అంద వికారమైన చట్రంలో బిగించిన ఒక అందమైన బొమ్మ ఈ కథ.

**వక్కలంక రామారావు**

---

చచ్చి

పులి గుహలోకి ప్రవేశిస్తున్న లేడిపిల్లలా బయటికొచ్చింది మా ఆవిడ ఆమె వెనుక ఏడుస్తూ మా అబ్బాయి' ఆ పని బయటికి చెయ్యలేని నేను"

ఇప్పుడు భుజంగం పక్కన అతని భార్య, కొడుకు కూడా ఉన్నారు

'హే! భగవాన్! ఏం జరగబోతుందిప్పుడు' నా మనసు మూగగా రోదిస్తోంది గుండెనెవరో పట్టిపిండుతున్నట్టుంది

ఇంకాస్త ముందుకురా! నా భార్యని శాసించాడు

ఎందుకు అంటూ వణికి పోతూ ఒక్కడుగు ముందుకేసింది

అంతే!

## పడగ నీడ!

మరు క్షణంలో భుజంగం- అతని భార్యను నా భార్య కాళ్ళ మీద పడేలా అతని కొడుకును మా అబ్బాయి కాళ్ళమీద పడేలా తోశాడు

ఎవరూ ఊహించని ఆ సంఘటనకి ప్రాన్పడిపోయాను నా శ్రీమతి పరిస్థితీ అలాగే ఉంది విషాదంలో ఆనందం ఎంత విచిత్రం!

పంతులూ! మా అబ్బాయి తరఫున దీని తరఫున మీ భార్యా భర్తలిరువురూ నన్ను క్షమించండి ఇంకెప్పుడిలాంటి పొరపాటు జరగనియ్యను రౌడీగాడన్న ముద్ర పడి నా బతుకెలాగూ చెడి పోయింది రౌడీగాడి కొడుకు రౌడీగాడి పెళ్లాంలా ఈ లిద్దరూ బతకటానికి ఈ జనాలమీద జులుం చెలాయిస్తే నేనూరుకోను వస్తా!

పదండెహె!"అన్నాడు భార్యని కొడుకునుద్దేశించి

చిన్నబోయిన మొహంతో, అతని భార్య ఆమె వెనకాలే అతని కొడుకు ఇంట్లోకి వెళ్ళిపోయారు

నా భార్య అప్రయత్నంగా చేతులు జోడిస్తూ గద్గదికంగా అంది- భుజంగం ఈ రోజునుంచి నాకు అన్నయ్యలాంటివాడు అతనిది పడగనీడకాదు భద్రమైన గొడుగునీడ"

నేను కూడా అతని గొప్ప మనసుకి లోలోపలే జోహారు లర్పించుకున్నాను అతన్ని తప్పుగా అంచనా వేసుకున్నందుకు విచారించాను

ఇదేమి అర్థంకాని మా అబ్బాయి తెల్లముఖం వేసుకుని చూస్తూ ఉండిపోయాడు □